# మోవాడ్‌లో కుమ్రం భీం వర్ధంతి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 29 : ఆసిఫాబాద్ మండలంలోని మోవాడ్ గ్రామంలో మంగళవారం కుమ్రం భీం వర్ధంతిని గ్రామస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. మారుమూల గ్రామంలో భీం విగ్రహం ఏర్పాటు చేసి వర్ధంతిని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, గుండి మాజీ సర్పంచ్ జాబోరీ రవీందర్, సింగిల్ విండో చైర్మన్ అలి బిన్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి



ఆందోళన అనంతరం ఏఈవోకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

# నష్ట పరిహారం అందించాలని ఆందోళన

దహెగాం, అక్టోబర్ 29 : భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందించాలని మొట్లగూడ, రాంపూర్, రావులపల్లి, దిగడ గ్రామాలకు చెందిన రైతులు మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం ఏఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు జలెల్ల వెంకటేశ్, కోవ కనకయ్యతోపాటు పలువురు రైతులు మాట్లాడుతూ.. ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు ప్రాణహిత బ్యాక్ వాటర్‌తో తమ పంటలు పూర్తిగా నీట మునిగి దెబ్బతిన్నాయన్నారు. సర్వే నిర్వహించిన అధికారులు నష్ట పరిహారం కొందరికే ఇచ్చినట్లు పేర్కొన్నారు. నాలుగు గ్రామాల్లో దాదాపు 300 ఎకరాల్లో 450 మంది రైతుల పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నామమాత్రంగా ఊరికో పది మంది వరకు పరిహారం అందించి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. పరిహారం కూడా రాజకీయ పార్టీకి చెందిన వారికి మాత్రమే వచ్చాయని ఆరోపించారు. సర్వే నివేదికల్లో ఉన్న ప్రతి రైతుకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తమకు నష్టపరిహారం అందించే వరకు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జిలెల్ల వెంకటేశ్, కోవ కనకయ్య, ఇర్ఫాన్, దన్నూరి మల్లేశ్, సిడం శంకర్, ఎల్కరి ప్రభాకర్, చౌదరి అంకన్న, ఆలం శంకర్ పాల్గొన్నారు.

# మూత్రపిండ యాంజియోప్లాస్టీలో 'టచ్' చరిత్రాత్మక విజయం

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 29 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టచ్ ఆసుపత్రిలో మూత్రపిండ యాంజియోప్లాస్టీలో చరిత్రాత్మక విజయం సాధించినట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. ప్రముఖ కార్డియాలజిస్ట్ వైద్యులు రాజేశ్ బుర్కొండ ఆధ్వర్యంలోఅధునాతన పద్ధతులతో మూత్రపిండ యాంజియోప్లాస్టీ విధానం ద్వారా ఓ రోగికి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి సర్జరీలు అరుదుగా జరుగుతుంటాయని, నగరాల్లో లభించే ఖరీదైన వైద్య సదుపాయాలు ఇప్పుడు టచ్ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. అత్యాధునిక పద్ధతుల్లో ఈ ఆపరేషన్ నిర్వహించామన్నారు. టచ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడం గర్వంగా ఉందన్నారు. వైద్య చికిత్స అనంతరం రోగిలో మెరుగైన ఫలితాలు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని ఆసుపత్రి యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు మాటేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



టచ్ ఆసుపత్రి వైద్య బృందం

# పగలే పాఠశాలకు సెలవు

పెంచికల్ పేట్, అక్టోబర్ 29 : మండలంలోని మారుమూల గిరిజన గ్రామం మొర్లిగూడలో గల ప్రాథమిక పాఠశాలలో 28 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఏకోపాధ్యాయ పాఠశాల కాగా.. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లాడు. దీంతో రెగ్యూలర్ ఉపాధ్యాయుడు లేడు. రోజుకొకరిని విద్యాశాఖ అధికారులు కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో డిప్యూటేషన్ ఉపాధ్యాయుడు రమాకాంత్ ఉదయం 9 గంటలకు పాఠశాలను తెరిచి, పగలు 12 గంటలకు పాఠశాలను బందు చేసి విద్యార్థులను ఇంటికి పంపించి అతను ఇంటికి వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటికి వెళ్తున్న విద్యార్థులను గ్రామస్తులు అడుగగా 'ఉపాధ్యాయుడు వెళ్లిపోయాడు అందుకే మేము ఇంటికి వెళ్తున్నామని గ్రామస్తులకు విద్యార్థులు తెలిపారు. దీనిపై ఎంఈవో రమేశ్ బాబును వివరణ కోరగా.. నాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని తెలిపారు. ఇప్పటివరకు ఆ పాఠశాలకు నూతన ఉపాధ్యాయుడు జాయిన్ కాలేదని, అందుకోసం అగర్‌గూడ పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరిని డిప్యూటేషన్‌పై పంపిస్తున్నామని అన్నారు. మొర్లిగూడ ప్రాథమిక పాఠశాలకు శాశ్వత ఉపాధ్యాయుడిని నియమించాలని కోరుతున్నారు.



మధ్యాహ్నం ఇంటికి వెళ్తున్న విద్యార్థులు

## వన్యప్రాణులను వేటాడితే చర్యలు

**ఆసిఫాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్‌కుమార్**

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 29 : వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ తెలిపారు. జిల్లాలోని సిర్పూర్ లో జరిగిన ఘటన నేపథ్యంలో తన కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూర్ రేంజ్ పరిధిలో వన్యప్రాణులను వేటాడుతున్న ఎనిమిది మందిని గుర్తించినట్లు తెలిపారు. వీరిలో ఏడుగురిని అదుపులోకి తీసుకోగా, ఒకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడిగా గుర్తించిన దీపక్ ఠాకూర్ ఇంట్లో అడవి పంది మాంసాన్ని గుర్తించినట్లు తెలిపారు. గతంలో కూడా వేటకు ప్రయత్నించినట్లు నిందితులు అంగీకరించారన్నారు. పంది తలను తన ఇంటి సమీప ప్రాంతాల్లో కాళ్లను మరోచోట కనుగొన్నట్లు వివరించారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా తామే నేరం చేసినట్లు అంగీకరించారని తెలిపారు. సిర్పూర్ జడ్జి సమక్షంలో మంగళవారం ఉదయం నాలుగు గంటలకు ఏడుగురు నిందితులను రిమాండుకు పంపించామన్నారు. ప్రజలు సర్వేకు సహకరించాలని సూచించారు.

## నిందితుడిపై పీడీ యాక్టు

**ఎస్పీ శ్రీనివాస్‌రావు**

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 29 : జైనూర్ ఆదివాసీ మహిళ పై అత్యాచారానికి యత్నించి జైనూర్ ఘటనకి కారణమైన నిందితుడు ముగ్దుంపై పీడీ యాక్టు నమోదు చేసినట్లు ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నిందితుడిపై చర్లపల్లి జైలులో ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. నేరాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా తప్పించుకోలేరని ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని తెలిపారు.

## ధ్రువపత్రాల పరిశీలన

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 29 : డీఎస్సీ-2024 స్పెషల్ ఎడ్యుకేషన్‌లో 1:3 లో ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభమైనట్లు ఇన్‌చార్జి డీఈవో ఉదయ్‌బాబు తెలిపారు. ఈ ధ్రువపత్రాల వెరిఫికేషన్ రెండు రోజులపాటు కొనసాగనున్నట్లు తెలిపారు.



ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి డీఈవో ఉదయ్ బాబు





టీఎన్జీవోలు ఇండ్లు నిర్మిస్తున్న చోట కొత్తగా వెలసిన బోర్డు

**పట్టా ఉంది ఒకరి పేరుపై.. ఇండ్లు కట్టుకున్నది మరొకరు..**

# ఇవిగో.. టీఎన్జీవోల అక్రమాల లెక్కలు!

- 'నమస్తే తెలంగాణ' చేతికి పూర్తిస్థాయి ఆధారాలు
- 2010లో తహసీల్దార్ ఇచ్చిన పట్టాలను ఫోర్జరీ చేసిన టీఎన్జీవోలు
- అప్పుడు గ్రామ పంచాయతీని తప్పుతోవ పట్టించిన ఉద్యోగులు
- ఇప్పుడు మున్సిపాలిటీని తప్పుతోవ పట్టిస్తున్న వైనం
- లిస్టులో పేర్లు లేకుండా అక్రమంగా ప్లాట్లు పొందిన ఎనిమిది మంది టీఎన్జీవోలు
- ఈ ఎనిమిది మందిలో టీఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి, సెక్రెటరీ రాంమోహన్, తదితరులు

మంచిర్యాల, అక్టోబర్ 29(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలో అక్రమాల లెక్కలు బట్టబయలయ్యాయి. ప్రతిసారి ఎవరో ఒకరు ఫిర్యాదు చేయడం, దానిపై విచారణ చేయడం, రిపోర్ట్ సబ్మిట్ చేయడం మిన్నకుండిపోవడం తప్ప.. చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతూనే ఉన్నారు. అసలు టీఎన్జీవోల అక్రమాలకు సాక్ష్యాధారాలు ఏమున్నాయని అడిగిన ప్రతిసారి ఉన్నతాధికారుల నుంచి దాటవేసే సమాధానాలే తప్ప.. అసలు విషయం బయటికి వచ్చేది కాదు. కానీ.. ఇప్పుడు టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలోని అక్రమాలన్నింటినీ నిరూపించే ఆధారాలు 'నమస్తే తెలంగాణ' చేతికి చిక్కాయి. ఇప్పటి వరకు చేసిన సర్వేలు, టీఎన్జీవోలు చేసిన మోసాలపై గతంలోనే కథనాలు ప్రచురితమయ్యాయి. వాటికి కొనసాగింపుగా టీఎన్జీవో అక్రమాల లెక్కలన్నీ బయటపెట్టే అసలు సాక్ష్యాధారాలను ఇప్పుడు పాఠకుల ముందుకు తెస్తున్నాం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిస్తారని.. అక్రమాలకు కారకులైన టీఎన్జీవోల నాయకులపై కఠిన చర్యలు తీసుకుని, నష్టపోయిన టీఎన్జీవో ఉద్యోగులకు అండగా నిలుస్తారని ఆశిస్తున్నాం.



సర్వే నంబర్ 42లో ఇండ్లు నిర్మిస్తున్న టీఎన్జీవోలు

### భూమి ఒకరిది.. ఇల్లు మరొకరిది..

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఉన్న సర్వే నంబర్ 42లో 29.30 ఎకరాలను 2000 సంవత్సరంలో అప్పుడున్న ప్రభుత్వం టీఎన్జీవోలకు ఇచ్చింది. ఈ మేరకు ఫిజికల్ పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసింది. 2010లో లక్కీ డ్రా తీసి ఎవరికి ఏ ప్లాట్ వచ్చిందో ఆ నంబర్ల ఆధారంగా 341 మంది టీఎన్జీవోలకు ప్లాట్లు కేటాయిస్తూ అలాట్‌మెంట్ లిస్టును తయారు చేశారు. ఆ లిస్టును అనుసరించి అప్పుడున్న మంచిర్యాల ఎంఆర్‌వో ఫైనల్ పట్టా ధ్రువపత్రాలను జారీ చేశారు. ప్లాట్ అలాట్‌మెంట్ లిస్టులో 341 మందికి సంబంధించి ఎవరికి ఏ ప్లాట్ కేటాయించారు, వారికి ఇచ్చిన పట్టాలు, వాటిపై ఉన్న ప్లాట్ నంబర్లన్నీ స్పష్టంగా ఇప్పుడు 'నమస్తే' చేతికి చిక్కాయి. కాగా.. నస్పూర్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంలో కుడి పక్కన ఉన్న 119 ప్లాట్లలో కొందరు టీఎన్జీవోలు ఇండ్లు నిర్మించుకోగా, మరికొందరు ఓపెన్ ప్లాట్లుగా వాటిని వదిలేశారు. కానీ.. ఈ 119 మందిలో 2010లో ప్లాట్ అలాట్‌మెంట్ లిస్టు ప్రకారం పట్టాదారులుగా ఉన్న వారి స్థలాల్లోకి, మరొకరు వచ్చి ఇల్లు కుట్టుకున్నారు. ప్లాట్ అలాట్‌మెంట్ లిస్టు ప్రకారం పట్టాదారు ఒకరు ఉంటే, ఇండ్లు కట్టుకున్న వారు మరొకరు ఉన్నారు. ఈ లెక్కన అప్పుడున్న ఎంఆర్‌వో ఇచ్చిన ఫైనల్ పట్టాపై ఉన్న ప్లాట్ నంబర్లను, పేర్లను ఫోర్జరీ చేసి, గ్రామ పంచాయతీ అధికారులను తప్పుతోవ పట్టించి ఇండ్ల నిర్మాణాలు చేసినట్లు స్పష్టం అవుతున్నది. ఆ వివరాలను ఇక్కడ టేబుల్ రూపంలో ఇస్తున్నాం.

### అలాట్‌మెంట్ లిస్టులో లేని ఎనిమిది మంది..

లెక్క ప్రకారం 2010లో ప్లాట్ అలాట్‌మెంట్ లిస్టులో 341 మంది టీఎన్జీవోలు ఉన్నారు. ఈ లిస్టులో లేని 8మంది టీఎన్జీవోలు అక్రమంగా ప్లాట్‌లు పొంది అందులో ఇల్లు కట్టుకున్నారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఎంఆర్‌వో, ఆర్డీవో, కలెక్టర్ల నుంచి ఎలాంటి ఆర్డరు లేకుండా కేవలం టీఎన్జీవో సొసైటీ సొంత తీర్మాణంతో ఈ 8 మందికి ప్లాట్లు కేటాయించారు. ఈ హక్కు టీఎన్జీవో సొసైటీకి ఎక్కడిది.. ప్రభుత్వం దృష్టిలో లేకుండా ఈ 8 మంది ప్లాట్లు తీసుకోవడం ఎలా లీగల్ అవుతుంది. ఈ విషయం అధికారులకు తెలియదా? తెలిసి కూడా మిన్నకుండిపోతున్నారా? అన్న ప్రశ్నలకు సమాధానాలు దొరకాల్సి ఉంది. అక్రమంగా ప్లాట్లు పొందిన వారు టీఎన్జీవో సంఘంలో కీలక పదవులు అనుభవిస్తూ ఇష్టారాజ్యంగా కావాల్సిన దగ్గర ప్లాట్లు పొందారనే ఆరోపణలు ఉన్నాయి. లెక్క ప్రకారం ఒక్కో టీఎన్జీవోకు ప్రభుత్వం 175 గజాల స్థలాన్ని ఇచ్చింది. హన్మంతరావు కట్టుకున్న ఇల్లు 242 గజాలు, కె.సురేశ్ బాబు కట్టుకున్న ఇల్లు 262 గజాల్లో ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వారు ఇల్లు కట్టుకున్న పట్టించుకునే నాథుడే లేడు. ఇటీవల సర్వే నంబర్ 42 ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టిన ఓ ఐదంతస్తుల మేడను కూల్చిన అధికారులు ఇలా ఎక్కువ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన ఇండ్లపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. అంటే ఉద్యోగులకు ఒక లెక్క.. సామాన్యులకు ఒక లెక్కనా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

### అక్రమంగా తీసుకున్నది ఒక దగ్గర కట్టుకున్నది మరో దగ్గర..

ఈ 8 మంది అక్రమంగా ప్లాట్లు పొందడంతో ఆగిపోలేదు. వీరికి బై నంబర్లు వేసి ప్లాట్లు కేటాయించారు. గడియారం శ్రీహరికి ప్లాట్ నంబర్ 59/ఏ అని కేటాయిస్తే ఆయన ప్లాట్ నంబర్ 24లో ఇల్లు కట్టుకున్నాడు. శ్రీపతి బాపురావుకు 5/ఏ ప్లాట్ ఉంటే 73వ ప్లాట్‌లో, ఏసయ్యకు 70/ఏ ఉంటే ఆయనకు 101 ప్లాట్‌లో, పొన్న మల్లయ్యకు 70/బీకి బదులు ఆయన 102 ప్లాట్‌లో, సునీతకు 92/ఏ ఉండగా 63 ప్లాట్‌లో, కె.సురేశ్‌బాబుకు 77/ఏకు బదులు 104 ప్లాట్‌లో, హన్మంతరావుకు 77/బీ బదులు103 ప్లాట్‌లో, బి.రాంమోహన్ 4/ఏకు బదులు 113 ప్లాట్‌లో ఇల్లు కుట్టుకున్నారు. ఇది ఎలా సాధ్యమైంది. ఇవన్నీ అక్రమాలు కావా? అధికారులకు ఇవి కనిపించడం లేదా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక్కడ మరో గొప్ప విషయం ఏంటంటే.. ఇప్పుడున్న టీఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి, అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీపతి బాపురావు, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్నం మల్లయ్య వీరంతా ఎప్పుడో గెజిటెడ్ ఆఫీసర్లు అయ్యారు. కానీ.. నాన్ గెజిటెడ్ అధికారుల యూనియన్‌లో కొనసాగుతున్నారు. ఇలా గెజిటెడ్ ఆఫీసర్లు, టీఎన్జీవోలుగా కొనసాగొద్దని రాష్ట్ర ప్రభుత్వం జూలై 24, 2024న ఉత్తర్వులు విడుదల చేసింది. మంచిర్యాల జిల్లాలో మాత్రం దాన్ని టీఎన్జీవో సంఘం పాటించడం లేదు. ఈ అక్రమాల విషయాలు, గెజిటెడ్ ఆఫీసర్ల అనధికారిక కొనసాగింపు తెలిసి కూడా టీఎన్జీవోల రాష్ట్ర కార్యవర్గం వీరిని తొలగించేందుకు వెనకాడుతుండడటం గమనార్హం.

**అక్రమంగా ప్లాట్లు పొందిన వారు**

ఇప్పుడున్న టీఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి, సెక్రెటరీ బి.రాంమోహన్, అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీపతి బాపురావు, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జాయింట్ సెక్రెటరీలు సునీత, ఏసయ్యతోపాటు గతంలో టీఎన్జీవో అధ్యక్షుడిగా ఉన్న కె.సురేశ్‌బాబు, సెక్రెటరీ పి.హన్మంత్‌రావులు ఉన్నారు.

**అక్రమాలకు పాల్పడిన టీఎన్జీవోలపై చర్యలు తీసుకోవాలి**



టీఎన్జీవో సొసైటీకి సంబంధించిన అక్రమాల రిపోర్టు సీసీఎల్ఏ, కలెక్టర్ దగ్గర ఉన్నాయి. ఎన్ని సార్లు సర్వే చేసిన ఇదే రిపోర్ట్ వస్తది. కొత్తగా మారేది ఏం లేదు. ఉన్న రిపోర్ట్‌ల ఆధారంగా ఇప్పటికైనా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అక్రమాలకు పాల్పడిన టీఎన్జీవో ఉద్యోగులపై డిపార్ట్‌మెంటల్ యాక్షన్, క్రిమినల్ యాక్షన్ తీసుకోవాలి. ఇక జాప్యం చేయరని భావిస్తున్నా.

*- నయీం పాషా, సామాజిక కార్యకర్త.*

**2010లో ఇచ్చిన పట్టాలపై ఉన్న టీఎన్జీవోల పేర్లు, ఆ ప్లాట్‌లలో ఇల్లు కట్టుకున్న వారి పేర్లలోని తేడాలు ఇలా..**

| ప్లాట్ నెంబర్ | పట్టాదారు పేరు | ఇండ్లు కట్టుకున్నవారి పేరు |
|---|---|---|
| 1 | నారాయణరావు | టీఎన్జీవో మీటింగ్ హాల్ |
| 2 | బి.కమల | అన్‌నోన్ |
| 3 | ఎం.భాస్కర్‌రావు | అన్‌నోన్ |
| 4 | ఆకుల కిష్టయ్య | కోటగిరి దత్తాత్రి |
| 5 | ఏ.పద్మ లత | అన్‌నోన్ |
| 6 | వెంకట రమణ | ఏసురత్నం |
| 7 | ఎస్.రమేశ్ | రవీందర్ |
| 8 | తిరుపతి | మెబీన్ అహ్మద్ |
| 9 | పద్మలత | ఏ.కృష్ణ |
| 10 | సుభాష్ రావు | బాలాజీ రావు |
| 11 | సుశీల | ఉప్ప ప్రసాద్ |
| 12 | అదృష్ట దయామణి | మహేశ్ బాబు |
| 13 | ఎన్.పాపయ్య | అన్‌నోన్ |
| 14 | పి.నవీన్‌కుమార్ | అదృష్ట దయామణి |
| 15 | ఉప్ప ప్రసాద్ | అన్‌నోన్ |
| 16 | బాలాజీ రావు | అన్‌నోన్ |
| 17 | దిలీప్‌కుమార్ | అన్‌నోన్ |
| 18 | చంద్రప్రకాశ్ | ప్రవీణ్‌కుమార్ |
| 19 | శామల | అన్‌నోన్ |
| 20 | చంద్రజాయిన్ | అన్‌నోన్ |
| 21 | చక్రపాణి | అన్‌నోన్ |
| 22 | గడ్డం లక్ష్మణ్ | అన్‌నోన్ |
| 23 | సీహెచ్.రామయ్య | కె.నాగమణి |
| 24 | టీ.రామనారాయణ | గడియారం శ్రీహరి (ప్రస్తుతం టీఎన్జీవో అధ్యక్షుడిగా చలామణి అవుతున్న టీజీవో) |
| 25 | కృష్ణమూర్తి | సంపత్ శ్రీనివాస్ |
| 26 | వై.రమేశ్ | పి.యుగేంధర్ |
| 27 | దీపక్‌కుమార్ | టంకశాల రవీందర్ |
| 28 | విజయకుమార్ | సీహెచ్. రాజయ్య |
| 29 | రశీద్ ఖాన్ | రాములు |
| 30 | ఎస్.రాంచందర్ | గడ్డం లక్ష్మణ్ |
| 31 | శంశోద్దీన్ | చక్రపాణి |
| 32 | డి.భారతి | అన్‌నోన్ |
| 33 | భగవాన్‌దాస్ | వెంకటమ్మ |
| 34 | అక్బర్ ఖాన్ | చంద్రశేఖర్ |
| 35 | సుధాకర్ | అన్‌నోన్ |
| 36 | రోశయ్య | దేవి లక్ష్మినారాయణ |
| 37 | ఎం.లింగయ్య | ఓదెలు |
| 38 | డి.నారాయణ రావు | వై.రమేశ్ |
| 39 | గోవిందరెడ్డి | దీపక్‌కుమార్ |
| 40 | ఎస్.రాజానందం | విజయ్‌కుమార్ |
| 41 | వై.శ్రీదేవి | పి.రాజ్‌కుమార్ |
| 42 | తబసుం నాజ్ | ఎం. రాజలింగు |
| 43 | నాగేశ్వర్‌రావు | పెద్దపెల్లి రాజయ్య |
| 44 | విజయభాస్కర్ రెడ్డి | డి.నారాయణరావు |
| 45 | ఎం.రాజలింగు | గోవిందరెడ్డి |
| 46 | దామెర కవిత | ఎస్.రాజనందం |
| 47 | దనుంజయ రావు | అన్‌నోన్ |
| 48 | ఎస్.చంద్రమౌళి | రాంనారాయణ |
| 49 | మసూద్ అలీ | అన్‌నోన్ |
| 50 | ఉషన్న | ధనుంజయరావు |
| 51 | మోహన్‌రెడ్డి | దామెర కవిత |
| 52 | డి.రంగాగౌడ్ | మామిడి రాజలింగు |
| 53 | అన్‌నోన్ | విజయభాస్కర్‌రెడ్డి |
| 54 | ఎండీ ఫక్రుద్దీన్ | నాగేశ్వర్‌రావు |
| 55 | శివప్రసాద్ | సుధాకర్ |
| 56 | పి.మల్లయ్య | అన్‌నోన్ |
| 57 | కె.లింగయ్య | భగవాన్‌దాస్ |
| 58 | వి.లింగారెడ్డి | డి.భారతి |
| 59 | ఎడ్ల ఆనంద్ | భానయ్య |
| 60 | మహమ్మద్ గులామ్ | రాంచందర్ |
| 61 | సత్యనారాయణరెడ్డి | అన్‌నోన్ |
| 62 | మంగళ గిరి అప్పారావు | కె.రాజయ్య |
| 63 | సాబిర్ అహ్మద్ | సునీత(టీఎన్జీవో లీడర్) |
| 64 | తులా మురళీధర్‌రావు | తబసుం నాజ్ |
| 65 | ఎండీ జకీయుద్దీన్ | హరిత |
| 66 | శ్రీవాణి | అన్‌నోన్ |
| 67 | గులాం హుస్సేన్ | అన్‌నోన్ |
| 68 | విజయలక్ష్మి | ఎండీ.ఖాలిక్ పాషా |
| 69 | అన్‌నోన్ | దాసరి రంగా గౌడ్ |
| 70 | దేవరాజ్ | సురేశ్ |
| 71 | వెంకటరమణ | ఉషన్న |
| 72 | మల్లయ్య | మసూద్ అలీ |
| 73 | వెంకటేశ్వర్లు | శ్రీపతిబాపు రావు (టీఎన్జీవో లీడర్) |
| 74 | పద్మజ రాణి | అన్‌నోన్ |
| 75 | ఎస్కే చాంద్ | వాసాల లింగారెడ్డి |
| 76 | ఎన్.భూమేశ్వర్ | మధు |
| 77 | పి.శంకర్ | పతాకాల మల్లయ్య |
| 78 | అన్‌నోన్ | కె.శివప్రసాద్ |
| 79 | అన్‌నోన్ | అన్‌నోన్ |
| 80 | పి.చందర్ | అన్‌నోన్ |
| 81 | పి.నర్సారెడ్డి | ఈరుకుల్ల లింగయ్య |
| 82 | పి.రమేశ్ | బి.అరుణ |
| 83 | కె.వెంకటేశ్వర్లు | కళావతి |
| 84 | కె.నాగమణి | అన్‌నోన్ |
| 85 | పి.తిరుపతి | తులా మురళీధర్‌రావు |
| 86 | సంపత్ శ్రీనివాస్ | సాబిర్ అహ్మద్ |
| 87 | టంకశాల కిరణ్ | మంగళ గిరి అప్పారావు |
| 88 | వి. అంజయ్య | అన్‌నోన్ |
| 89 | ఎం.వీ నర్సమ్మ | ముజీద్ |
| 90 | హరిరాం | ఉమ |
| 91 | సీహెచ్.రాజయ్య | పి.వెంకటేశ్ |
| 92 | టి.పోశయ్య | వి.రాజేశం |
| 93 | మాటేటి రాములు | అన్‌నోన్ |
| 94 | రవికిషోర్ | గులాం హుస్సేన్ |
| 95 | ఆర్.లక్ష్మణ్ | శ్రీవాణి |
| 96 | సత్యనారాయణ | జకీయుద్దీన్ |
| 97 | డి.జయమ్మ | వెంకటేశ్వర్లు |
| 98 | నసీరుద్దీన్ | ఎన్.మల్లయ్య |
| 99 | రవీందర్‌రావు | అన్‌నోన్ |
| 100 | కె.తిరుపతి | దేవ్‌రాజ్ |
| 101 | శ్రీనివాసరావు | ఏసయ్య |
| 102 | సూర్యప్రకాశ్‌రావు | పొన్న మల్లయ్య |
| 103 | లక్ష్మణరావు | హన్మంతరావు |
| 104 | అజ్మత్ అలీ ఆరీప్ | కె.సరేశ్‌బాబు |
| 105 | డి.జయ | పి.శంకర్ |
| 106 | ఖాలిక్‌పాషా | భూమేశ్వర్ |
| 107 | గంద్రహరిత | షేక్ చాంద్ |
| 108 | కె.రాజేశ్వర్‌రెడ్డి | పద్మజ రాణి |
| 109 | మాధవి పాండు రంగు | బేబీ రాణి |
| 110 | రమేశ్‌బాబు | భాస్కర్‌రెడ్డి |
| 111 | ఐ.సాంబయ్య | రవికిరణ్‌రెడ్డి |
| 112 | హమిద్ అలీఖాన్ | బాలసంకుల సత్యనారాయణ |
| 113 | కుమారస్వామి | రాంమోహన్ |
| 114 | శశికళ | పురుషోత్తం |
| 115 | యార్లగడ్డ పాప | మీనాక్షి |
| 116 | టి.తిరుపతి | నాగమిణి |
| 117 | పోచన్న | యార్లగడ్డ పాప |
| 118 | రవీందర్ | శశికళ |
| 119 | డి.రాజయ్య | కుమారస్వామి |